మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ

వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

చింతలమానేపల్లి, జూలై 12 : చింతలమానేపల్లి మండలం కర్జెల్లి-గూడెం గ్రామాల మధ్య ప్రధాన రహదారి పక్కన వాగు వద్ద మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ లీకై నీరంతా వృథాగా పోతున్నది. గ్రామాల్లో తాగునీరు సరఫరా కాక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇలా వృథా చేయడమేమిటని అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి, మరమ్మతులు చేసి, నీటిని సక్రమంగా సరఫరా చేయాలని కోరుతున్నారు.

భూమికి బదులు భూమి ఇవ్వండి

జైపూర్/నస్పూర్, జూలై 12 : జైపూర్ మండలం టేకుమట్ల, ఎల్కంటి, షెట్‌పల్లి, నర్సింగాపూర్, బెజ్జాల, కిష్టాపూర్ గ్రామాల మీదుగా నిర్మించతల పెట్టిన గ్రీన్‌ఫీల్డ్ హైవేలో నష్టపోతున్న తమకు భూమికి బదులు భూమి ఇవ్వాలని బాధిత రైతులు కోరారు. ఈ మేరకు మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్‌కు శుక్రవారం వినతి పత్రం అందించారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నోటీసులు అందించిదని, ఆ నోటీసుల్లో పేర్కొన్న పరిహారానికి ఇతర ప్రాంతాల్లో గుంట భూమికూడా రాదని పేర్కొన్నారు. ఇప్పటికే మా ప్రాంతమంతా ఇండస్ట్రియల్ ఏరియాగా మారి, ఎకరాకు రూ.కోటి ధర పలుకుతున్నదని తెలిపారు. పరిహారంపై ప్రభుత్వం పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే భూములు ఇవ్వబోమని తేల్చిచెప్పారు.

జర్నలిస్టుపై దాడిని ఖండిస్తూ నిరసన

సిర్పూర్(టీ), జూలై 12 : ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగుల ఆందోళన వార్తల కవరేజీకి వెళ్లిన జర్నలిస్టుపై పోలీసులు చేసిన దాడిని ఖండిస్తూ శుక్రవారం సిర్పూర్(టీ) ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రెస్‌క్లబ్ సభ్యులు పైడి సంతోష్, నాజీర్, బండకింద రాజు, జమీల్, కృష్ణ, బాస సంతోష్, ధనుంజయ్, శంకర్, శేఖర్, దాస్, డోంగ్రి రవీందర్, శరత్‌చంద్ర పాల్గొన్నారు.

స్టాళ్ల కేటాయింపుపై సమావేశం

బెల్లంపల్లి, జూలై 12 : పట్టణంలోని 19వ వార్డులో ప్రారంభమవనున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనంలో స్టాళ్లు కేటాయించేందుకు కూరగాయల విక్రయదారుల జాబితాను మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత పరిశీలించారు. శుక్రవారం కమిషనర్ వెంకటేశ్వర్లుతో కలిసి విక్రయదారుల అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. అర్హులకు మాత్రమే స్టాళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, కౌన్సిలర్ సురేశ్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థిని బడిలో చేర్చిన అధికారులు

జన్నారం, జూలై 12 : జన్నారం గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందని 7వ తరగతి విద్యార్థి మందాడి అజయ్ బడి మానేయగా, మంచిర్యాల జిల్లా ఆపరేషన్ ముస్కాన్ బృందం ఎస్ఐ రామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం బాలుర ఆశ్రమ పాఠశాలలో చేర్పించారు. ముందుగా పొసకల్ పరిధిలోని పుట్టిగూడ గ్రామంలో అతని ఇంటికి వెళ్లి, తండ్రి భోజారావ్‌కు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్కాన్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

అన్ని విధాలా సహకరిస్తాం

- పెద్దపల్లి ఎంపీ వంశీ, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్
- మత్స్యపారిశ్రామిక సొసైటీ, జీపీ భవనాలు, సబ్ స్టేషన్, రైల్వే ఫ్లైఓవర్ ప్రారంభం
- కేసీఆర్ సర్కారు హయాంలోనే కొన్నింటి నిర్మాణం పూర్తి, మరికొన్నింటికి నిధులు



మందమర్రి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్, ఎంపీ వంశీకృష్ణ

భీమారం, జూలై 12 : ముదిరాజ్‌లకు అన్ని విధాలుగా సహకరిస్తామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సొసైటీ భవన నిర్మాణానికి 2016లో అప్పటి ఎమ్మెల్యే నల్లాల ఓదెలు రూ.10 లక్షల ప్రత్యేక నిధులు తెచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 2018 లోనే భవనం పూర్తియ్యింది. కాగా, శుక్రవారం ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు పలు సమస్యలను విన్నవించారు. గొల్లవాగు ప్రాజెక్ట్ వద్ద అలుగుకు జాలీ కావాలని, ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయడంతో పాటు మత్స్య పారిశ్రామిక శాఖ భవనం వద్ద బోరుతో పాటు, మూత్రశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు పోడెటి రవి, మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్‌కుమార్ నాయక్ పాల్గొన్నారు.

ముదిరాజ్ యువకులకు పోలీసుల ఫోన్ కాల్స్

ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన నేపథ్యంలో స్థానిక ముదిరాజ్ యువకులను స్టేషన్‌కు రావాలని పోలీసులు ఫోన్లు చేయడంతో పాటు, వారి ఇండ్లకు వెళ్లారు. ఏ తప్పూ చేయనప్పుడు ఎందుకురావాలని ప్రశ్నించినట్లు దాసరి కళవతి, సుంకరి గోపాల్, అనవేని సంతోష్, సుంకరి సంపత్, సుంకరి భూమేశ్ తెలిపారు. మత్స్య పారిశ్రామిక సొసైటీ భవన నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యే వస్తున్నారని తెలుసుకున్న యువకులు, ఎన్ని సార్లు ప్రారంభిస్తారని, వారిని అడ్డుకుంటామని గురువారం రాత్రి భీమారం వాట్సాప్ గ్రూపులో చాట్ చేసుకున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు కొందరు పోలీసులకు ఫిరాయదు చేయగా, యువకుల ఇండ్లకు వెళ్లారు.

సబ్ స్టేషన్ ప్రారంభం..

చెన్నూర్, జూలై 12 : చెన్నూర్ పట్టణంలో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను ఎంపీ వంశీ, ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, విద్యుత్‌శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రైల్వే ఫ్లై ఓవర్ వంతెన..

మందమర్రి, జూలై 12 : మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీ వద్ద జాతీయ రైల్వే ట్రాక్‌పై నూతనంగా రూ.22.90 కోట్లతో నిర్మించిన రైల్వే ఫ్లై ఓవర్ వంతెనను ఆర్‌అండ్‌బీ అధికారులతో కలసి ఎమ్మెల్యే, ఎంపీ ప్రారంభించారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఆర్ అండ్‌బీ ఈఈ నర్సింహాచారి, డిప్యూటీ ఈఈ రమేశ్, ఏఈ హరీశ్ పాల్గొన్నారు.

కుర్చీలు లేక నిల్చున్న అధికారులు..

వంతెన ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సరిపడా కుర్చీలు లేక అధికారులు నిల్చోవాల్సి వచ్చింది. కాగా, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ బాల్క సుమన్ కృషితో మంజూరైన నిధులతో నిర్మించిన ఆర్వోబీ ప్రారంభోత్సవంలో ఎంపీ, ఎమ్మెల్యేల ఆర్భాటం ఏంటనే విమర్శలు సర్వత్రా వస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడచినా ఒక్క అభివృద్ధి పనికూడా చేపట్టని వారు, నాటి ప్రభుత్వంలో మంజూరై, పూర్తైన వంతెన ప్రారంభించి వారే చేసినట్లు చెప్పుకోవడమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

జీపీ కార్యాలయం..

కోటపల్లి, జూలై 12 : కోటపల్లి మండలం నక్కలపల్లిలో రూ.20లక్షలతో నిర్మించిన జీపీ భవనాన్ని ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ పోటు రాంరెడ్డి, మాజీ సర్పంచ్ తోట అశోక్, ఎంపీడీవో ఆకుల భూమయ్య, రేంజర్ రుద్రాక్ష రవి, ఎంపీవో ముల్కల్ల సత్యనారాయణ, కార్యదర్శి మద్ది శివకృష్ణ, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

జైపూర్, జూలై 12 : జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో పలువురు లబ్ధిదారులకు ఎంపీ వంశీ, ఎమ్మెల్యే వివేక్ కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎండీ ఫయాజొద్దీన్, ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వంతెన ఒక్కటే..శిలాఫలాకాలు రెండు..!

మందమర్రి, జూలై 12 : మందమర్రి పట్టణంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం ప్రారంభించిన రైల్వే ఫ్లై ఓవర్ వంతెన ప్రారంభోత్సవానికి రెండు శిలాఫలాకాలను ఏర్పాటు చేయడం విమర్శలకు దారి తీసింది. సింగరేణి వర్క్‌షాప్ వైపు ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఎంపీ, ఎమ్మెల్యే.., రామన్ కాలనీ వైపు ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆర్‌అండ్‌బీ అధికారులు ఆవిష్కరించి, ప్రారంభించారు. ఒకే వంతెనకు రెండు శిలాఫలకాలను ఏర్పాటు చేయడంపై పట్టణ ప్రజలు, వాహనదారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చెప్పిన ప్రకారం వంతెన రెండుదారులు ఉండడం వల్ల రెండు శిలాఫలకాలను ఏర్పాటు చేశామని, ఆ మేరకే తాము శిలాఫలకాన్ని ఆవిష్కరించామని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మంచిర్యాలటౌన్, జూలై 12: ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ సూచించారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా మంచిర్యాలలోని 7, 15వ వార్డుల్లో శుక్రవారం ఆయన ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 7, 15వ వార్డుల కౌన్సిలర్లు బాదావత్ ప్రకాశ్, శ్రీరాముల సుజాత, మెప్మా టీఎంసీ చంద్రయ్య, సీపోలు సరోజ, అరుణ, సుజాత, ఆర్పీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్, జూలై 12 : నస్పూర్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో కమిషనర్ చిట్యాల సతీశ్‌తో కలిసి చైర్మన్ సుర్కిళ్ల వేణు పర్యటించారు. ఇంటింటా తిరిగి పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సీపతి సుమతీ మల్లేశ్, ఆర్కే సతీశ్, ఆర్ఐ తిరుపతి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లంపల్లి, జూలై 12 : బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 23, 27 వార్డుల్లో డ్రైడే నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత తెలిపారు. కౌన్సిలర్లు గుజ్జ రవి, పద్మావతి, నాయకులు రమేశ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, జూలై 12 : మామిడిగట్టులో పారిశుధ్య పనులను ఎంపీడీవో రా జేశ్వర్, కార్యదర్శి పరిశీలించారు. అనంతరం ఇంటింటా మొక్కలు పంపిణీ చేశారు. ఆశ కార్యకర్త, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు

వాంకిడి, జూలై 12 : వాంకిడి మండలం బంబార గ్రామంలోని బాలుర ఆశ్రమ పాఠశాలను మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి రవిదాస్ సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సహాయకురాలు, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భద్రతా సూత్రాలను పాటిస్తూ పని చేయాలి

మందమర్రి, జూలై 12 : సింగరేణిలోని అన్ని విభాగాల ఉద్యోగులు భద్రతా సూత్రాలను పాటించాలని హైదరాబాద్ రీజియన్-2 మైనింగ్ డీఎంఎస్ ఎన్ నాగేశ్వర్ రావు సూచించారు. మందమర్రి జీఎం మనోహర్ అధ్యక్షతన ఎల్లందు క్లబ్‌లో సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌పై గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు, మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ ఏరియా జీఎంలు, సేఫ్టీ అధికారులు, గనులు, డిపార్ట్‌మెంట్ల పిట్ కార్యదర్శులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. జీఎం సేఫ్టీ కార్పొరేట్ గురువయ్య, శ్రీరాంపూర్ జీఎం సంజీవ రెడ్డి, బెల్లంపల్లి జీఎం రవి, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచి కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

తాండూర్, జూలై 12 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని తాండూర్ మేజర్ జీపీ కార్యదర్శి తపాస్‌కుమార్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా తాండూర్ జీపీ పరిధిలో ఇంటింటా మొక్కలను పంపిణీ చేశారు. ఉపాధి హామీ, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, జూలై 12 : మందమర్రి ఆదర్శ పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో గ్రీనరీ ఇన్‌చార్జి విఠల్, అమీర్ పాషా, శేఖర్, పీడీ చిన్నక్క పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, జూలై 12 : మండలంలోని పొన్నారంలో ఇంటింటా కార్యదర్శి హరీశ్ మొక్కలు పంపిణీ చేశారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, ముప్పిడి ఉషా, నల్లెల్లి తిరుమల, గ్రామస్తులు పాల్గొన్నారు.

జైనూర్, జూలై, 12 : మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ ఏపీవో నగేశ్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నగేశ్, టీఏ గులాబ్‌సింగ్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

కాగజ్‌నగర్, జూలై 12 : కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ కమాలాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అంతరాయం ఉంటుందని, వినియోగాదారులు సహకరించాలని కోరారు.

లక్షెట్టిపేట, జూలై 12 : లక్షెట్టిపేట సబ్ స్టేషన్ 33కేవీ లైన్‌లో అత్యవసర మరమ్మతుల కారణంగా జన్నారం, లక్షెట్టిపేట, దండేపల్లి మూడు మండలాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీఈ ప్రభాకర్‌రావు తెలిపారు.

రెబ్బెన జూలై 12 : సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండలంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ ఇమ్రాన్ తెలిపారు.

కాసిపేట, జూలై 12 : కాసిపేట మండలంలో 33/11 కేవీ కొండాపూర్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి 1 గంట వరకు విద్యుత్ ఉండదని ఏఈ స్వర్ణలత తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

హాజీపూర్, జూలై 12 : ర్యాలీ గడ్‌పూర్‌లోని 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా ర్యాలీ గడ్‌పూర్, బాబానగర్, దుబ్బగూడెం, చిన్నగోపాల్‌పూర్, పెద్దగోపాల్‌పూర్, మొర్రిగూడెం, నగరం గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని హాజీపూర్ విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

చింతలమానేపల్లి, జూలై 12 : మండల కేంద్రంతో పాటు రవీంద్రనగర్, బాలాజీ అనుకోడ, గంగాపూర్, బాబాపూర్, బాబాసాగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రవీందర్ తెలిపారు. రవీంద్రనగర్‌లోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో కొత్తగా 5 ఎంవీఏ పీఆర్టీ ఏర్పాటు చేస్తుండడం వల్ల ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

జన్నారం, జూలై 12 : జన్నారం మండలం మురిమడుగు పంచాయతీ కొమ్ముగూడెం నుంచి అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు గురువారం రాత్రి కొమ్ముగూడెంకు సిబ్బంది వెళ్లి, చూడగా ఆటోలో బియ్యం బస్తాలు ఉన్నాయని పేర్కొనారు. పోలీసులను చూసి డ్రైవర్ పారిపోయాడని, బియ్యంతో పాటు, ఆటోను స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

జీరో బిల్లు సవరణకు అవకాశం

కాగజ్‌నగర్, జూలై 12 : విద్యుత్ జీరో బిల్లు రానివారి కోసం ప్రజాపాలనా సేవా కేంద్రంలో సవరణకు అవకాశం కల్పించినట్లు విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజినీర్ నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహ జ్యోతి పథకంలో భాగంగా ప్రజాపాలన దరఖాస్తులో యూఎస్‌సీ నంబర్ తప్పుగా రాసిన వారు, అలాగే అద్దెకు ఉంటున్నవారు సైతం ఇల్లు మారితే ప్రస్తుతం ఉంటున్న ఇంటి యూఎస్‌సీ నంబర్ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో, గ్రామీణ ప్రాంత వినియోగాదారులు మండల పరిషత్ కార్యాలయంలో సవరించుకోవాలని సూచించారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

కోటపల్లి, జూలై 12 : డెంగీపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ అసిస్టెంట్ పబ్బ సుధాకర్ గౌడ్, ఏఎన్ఎం తిరుపతమ్మ సూచించారు. డెంగీ మాసోత్సవాల సందర్భంగా కోటపల్లి మండలంలోని ఎసన్వాయి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల సంఖ్య పెరగకుండా ఉండేందుకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల రక్షణ కోసం తెరలను వాడాలని సూచించారు.

కోళ్ల ఫారాల అందజేత

కోటపల్లి, జూలై 12 : హైదరాబాద్ ఐకార్ క్రీడా అధ్వర్యంలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మండలంలోని మల్లంపేట ఎస్సీ మహిళా పరస్పర సహకార పొదుపు సంఘం మహిళలకు 100 శాతం సబ్సిడీపై కోళ్ల ఫారాలను క్రీడా నోడల్ ఆఫీసర్ టీవీ ప్రసాద్ అందచేశారు. మహిళా సంఘాలు పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఆర్థిక పురోగతి సాధించేందుకు కోళ్ల ఫారాలు అందచేసినట్లు వివరించారు. డాక్టర్ అన్షిద, ఎస్సీ సబ్ ప్లాన్ కో-ఆర్డినేటర్స్ సంపత్, సునీల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

పెంచికల్ పేట్, జూలై 12 : మండలంలోని అగర్‌గూడ గ్రామంలో గురువారం రాత్రి సిడెం ఆకాశ్ (23) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ కొమురయ్య తెలిపారు. సిడెం శంకర్-యశోద కొడుకు ఆకాశ్.. మంచిర్యాలలో డిగ్రీ చదువుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నాడు. ఇటీవల జీడీ కానిస్టేబుల్ ఫలితాల్లో క్వాలిఫై కాలేదన్న బాధతో మనస్తాపం చెంది, ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థిక సాయం

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూలై 12 : తొక్కిగూడ గ్రామానికి చెందిన రాజక్క కొద్ది రోజుల క్రితం జంతువుల కోసం అమర్చిన కరెంటు తీగలు తగిలి కంటి చూపు కోల్పోయింది. విషయం తెలుసుకున్న వాంకిడి ఎస్ఐ డోలకాసి సాగర్, సొంత ఖర్చులతో హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖానలో వైద్యం చేయించారు. ఆమె ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా 'పోలీసులు మీ కోసం'లో భాగంగా శుక్రవారం ఎస్సీ కార్యాలయంలో ఎస్పీ శ్రీనివాస్ రావు రూ.5వేలు, నిత్యావసర సరుకులు అందజేశారు. పేదలకు పోలీసులు ఎల్లవేళలా అండగా ఉంటారని ఎస్పీ తెలిపారు.

అంగన్‌వాడీలకు ఫ్రీ స్కూల్ ట్రైనింగ్

భీమారం, జూలై 12 : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 11 గ్రామ పంచాయతీల అంగన్వాడీ టీచర్లకు ఫ్రీ స్కూల్ ట్రైనింగ్‌ను ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత నిర్వహించగా ఎంపీడీవో రాధ రాథోడ్ వచ్చి మాట్లాడారు. ఫ్రీ ప్రైమరి విద్యను అందించాలని తెలిపారు.

పీరీలకు ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్ : పీరీలకు మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 12 : రెబ్బెన మండలం పుంజుమేర గుడా పీరీలకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి శుక్రవారం తన నివాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆమె మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా మొహర్రం పండుగ జరుపుకోవాలని అన్నారు.

జైనూర్ జూలై 12 : మండలంలోని బాలాజీనగర్‌లో శుక్రవారం పీరీల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు పీరీలను పట్టుకుని ఆట పాటలతో నృత్యాలు చేస్తూ రాత్రి సమయాల్లో పీరీలా వద్ద పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గణపత్, క్రిష్ణ, ఉత్తం, కనక రాంజీ, రాందాస్, అనంద్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు

చెన్నూర్, జూలై 12 : చెన్నూర్ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎవ్వరైనా కఠిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏడీ జగన్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. చెన్నూర్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఇసుక రవాణా కోసం జిల్లాలో గోదావరిపై కొల్లూరు వద్ద మూడు ఇసుక క్వారీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటి ద్వారానే ఆన్‌లైన్ పద్ధతిలో ఇసుక బుకింగ్ జరుగుతుందన్నారు. నిత్యం 270లారీల ఇసుక రవాణా సాగుతున్నదని తెలిపారు. ఈ క్వారీలపై నిఘా తీవ్రతరం చేసి, అక్రమ రవాణా, ఓవర్ లోడ్ లాంటి అక్రమాలను అరికట్టనున్నట్లు పేర్కొన్నారు. అందుకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జైపూర్ మండలంలో గురువారం 130 ట్రాక్టర్ల ఇసుక డంప్ సీజ్ చేసినట్లు తెలిపారు.

పోలీసుల కార్డెన్ సెర్చ్

లక్షెట్టిపేట, జూలై 12 : లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరి రోడ్డు వీకర్ సెక్షన్ కాలనీలో శుక్రవారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సుమారు 30 బైకులతోపాటు, రెండు ఆటోలను స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు. అనంతరం సీఐ నరేందర్ మాట్లాడుతూ.. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా సోదాలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత సత్ప్రవర్తనతో మెలగాలని, గంజాయి, డ్రగ్స్ జోలికి పోవద్దని సూచించారు. లక్షెట్టిపేట ఎస్ఐ సతీశ్, ఎస్ఐ-2 తానీజీ, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్, జూలై 12 : సీసీసీ నస్పూర్‌లోని ఇందిరమ్మ కాలనీలో సీఐ ఆకుల అశోక్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలో పోలీసులు ఇంటింటా తనిఖీలు చేపట్టారు. అనుమతి పత్రాలు లేని 57 బైకులు, ఆటో, ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుగుణాకర్, ఎస్ఐ-2 జితేందర్‌సింగ్, పోలీస్‌లు తిరుపతి, శంకర్, చంద్రశేఖర్, సతీశ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వినతి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 12 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచి ఇవ్వాలని వీహెచ్ పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రెగుంట కేశవరావు, వీహెచ్ పీఎస్ నాయకులు లింగామూర్తి, విక్రమ్, శ్రీనివాస్, కళ్యాణ్ కుమార్, రాజయ్య, పింఛన్ దారులు మల్లక్క, కమల, లక్ష్మి తదితరులు ఉన్నారు.

రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

మంచిర్యాల అర్బన్, జూలై 12 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల కోసం ప్రత్యేక రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు అన్నారు. న్యాయవాది రవికుమార్‌పై పోలీసులు దాడిచేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం సిద్ధిపేట బార్ అసోసియేషన్ హాలుకు వెళ్లి, మంచిర్యాల బార్ అసోసియేషన్ సంఘీభావం ప్రకటించింది. తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్, రంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ, హైదరాబాద్ నాంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, స్టేట్ వర్కింగ్